

బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

### నేడు పరిగిలో సీఎం కేసీఆర్

# ప్రజా ఆశీర్వాద సభ

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి**

పరిగి, నవంబర్ 21 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పరిగిలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. పట్టణంలోని జింఖానా మైదానంలో మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్న బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సెంటిమెంట్‌గా ఈసారి కూడా జింఖానా మైదానంలోనే సీఎం కేసీఆర్ బహిరంగసభను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని పరిగి, పూడూరు, దోమ, కులకచర్ల, చౌడాపూర్, గండీడ్, మహ్మదాబాద్ మండలాల నుంచి భారీ ఎత్తున ప్రజలు, అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. ఈనెల 13వ తేదీన కులకచర్లలో మంత్రి కేటీఆర్ రోడ్‌షో సక్సెస్ కావడంతో ఉత్సాహంతో ఉన్నటువంటి బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం పరిగిలో జరుగనున్న బహిరంగ సభను సుమారు 50వేల మందితో విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పరిశీలించి తగు సూచనలు చేశారు. సీఎం కేసీఆర్ బహిరంగసభకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దోమ వైస్ ఎంపీపీ మల్లేశం, రాఘవాపూర్ సర్పంచ్ జగన్ పాల్గొన్నారు.

బొంరాస్‌పేట, నవంబర్ 21 : పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి పాటుపడిన బీఆర్ఎస్ పార్టీకి త్వరలో జరుగనున్న ఎన్నికల్లో మరోసారి పట్టం కట్టాలని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ప్రజలకు పిలుపినిచ్చారు. మంగళవారం దుద్యాల మండలంలోని హకీంపేట, పోలేపల్లి గ్రామాల్లో మంత్రి ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు, బీఆర్ఎస్ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వాల పాలనలో కరెంటుకోసం నరకయాతన పడ్డ రైతులు తెలంగాణ వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలతో ఆ బాధలను మరిచిపోయారని, హాయిగా వ్యవసాయం చేసుకుంటూ పంటలు పండించుకుంటూ జీవిస్తున్నారన్నారు. అయితే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు కాని హామీలిస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని.. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీ కావాలా.. 24 గంటలపాటు విద్యుత్తు ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలుపుదామా ప్రజలు విచక్షణతో ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్ మోసపూరిత గ్యారెంటీలను ప్రజలు నమ్మడంలేదన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని.. ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కొడంగల్ అభ్యర్థి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేండ్లలో కొడంగల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని.. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీచ్చారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజలు ఎన్నికల సమయంలోనే గుర్తొస్తారని విమర్శించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ దుద్యాల మండలాధ్యక్షుడు చాంద్‌పాషా, మండల ఇన్‌చార్జి కిషన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ వెంకటేశ్, సర్పంచ్ రామకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే

# కష్టాలు తప్పవు

- దుద్యాల మండలంలోని హకీంపేట, పోలేపల్లి..మద్దూర్ మండలంలోని నందిపహాడ్, లక్కయ్యపల్లి, పల్లెర్ల తదితర గ్రామాల్లో ముమ్మర ప్రచారం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమేనని వ్యాఖ్య
- రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



మద్దూర్ (కొత్తపల్లి) : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

## అభివృద్ధిని ప్రోత్సహించండి

మద్దూర్ (కొత్తపల్లి), నవంబర్ 21 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కష్టాలు తప్పవని.. మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించి ప్రగతిని ప్రోత్సహించాలని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నందిపహాడ్, లక్కయ్యపల్లి, పల్లెర్ల తదితర గ్రామాల్లో ఆయన ప్రచారాన్ని ముమ్మరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోతే గోస తప్పదని ప్రజలకు హెచ్చరించారు. నిత్యం మీలో ఒకరిగా ఉండే నరేందర్‌రెడ్డి కావాలా.. గాలి మోటర్‌లో తిరుగుతూ కొడంగల్ ప్రజలను విస్మరించిన రేవంత్‌రెడ్డి కావాలో నిర్ణయించుకోవాలన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ సలీం, మాజీ జడ్పీటీసీ బాల్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీఎం

# సభను సక్సెస్ చేయాలి

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి
- కోస్గిలో సభాస్థలి, హెలిప్యాడ్ పరిశీలన

కోస్గి, నవంబర్ 21: కోస్గిలో నేడు జరుగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కోస్గి పట్టణంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ మైదానంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం ఆయన సభాస్థలిని, హెలిప్యాడ్‌ను పరిశీలించారు.



సభా స్థలాన్ని పరిశీలించిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**పటిష్ట బందోబస్తు**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కోస్గి మండలంలో నేడు జరుగనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు పటిష్ట బం దోబస్తును ఏర్పాటు చేసినట్లు నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. మంగళవారం ఆయన కోస్గిలో ప ర్యటించి.. బహిరంగ సభ స్థలాన్ని, హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి పలు సూచన లు చేశారు. ఆయన వెంట అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐ జనార్దన్‌రెడ్డి, ఎస్‌ఐలు శ్రీనివాసులు, నరేశ్ ఉన్నారు.

# మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

- చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి
- మర్పల్లి, బంట్వారంలలో బీఆర్ఎస్ కార్యకర్తల బూత్ కమిటీ సమావేశాలు



బంట్వారం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

మర్పల్లి, నవంబర్ 21: ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమేనని, ఎమ్మెల్యేగా మెతుకు ఆనంద్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మర్పల్లి, బంట్వారం మండల కేంద్రా ల్లో ఆయన బీఆర్ఎస్ కార్యకర్తల బూత్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని.. ఇంటింటికెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలను వివరించాలన్నారు. సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతుంటోపాటు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్‌గుప్తా, టౌన్ ప్రెసిడెంట్ గఫార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ బంట్వారం మండలాధ్యక్షుడు రాములుయాదవ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు ఖాజాపాషా, సుధాకర్‌గౌడ్, బలవంత్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

### రేపు వికారాబాద్‌లో ప్రజా ఆశీర్వాద సభ

ధారూరు, నవంబర్ 21 : వికారాబాద్ పట్టణంలో ఈ నెల 23న నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మండలంలోని ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 23న వికారాబాద్ పట్టణంలో జరిగే ప్రజా ఆశీర్వాదసభ ను సక్సెస్‌ఫుల్ చేయాలన్నారు. అనంతరం మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, యువకులు, 20 మంది మండలాధ్యక్షుడు రాజూనాయక్, మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు వడ్ల నందు, విజయ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మోహిజ్ పాల్గొన్నారు.

**తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి**

# అధికంగా తరలిరావాలి

- నేడు తాండూరు పట్టణంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



తాండూరు : తాండూరు పట్టణంలోని విలేమూన్ మైదానంలో బుధవారం ఉదయం 11 గంటలకు జరుగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక నేతలతో కలిసి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు అధికంగా తరలిరావాలన్నారు.